ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIII/103/2022**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 31.12.2022 (శనివారం) నుండి 04.01.2023 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో **వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది.** పగటి ఉష్ణోగ్రతలు 31-35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 14-24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు **ఐదు** రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 31-35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 15-23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నీటి వసతి గల ప్రాంతాలలో యాసంగిలో జొన్న మరియు ప్రొద్దుతిరుగుడు పంటలను విత్తుకోవాలి.

**వరి**

- యాసంగిలో స్వల్ప కాలిక వరి రకాలతో నారు పోసుకోవడానికి అనుకూలం.
- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైనట్లైతే వరి నారుమడిలో చలి ప్రభావం తగ్గించి నారు ఎదుగుదలకు
  - పాలిథీన్ షీట్లతో నారుమడిని రాత్రిళ్ళు కప్పి ఉదయం వేళల్లో తీసివేయాలి.
  - ప్రతి రోజు ఉదయం నారుమడి నుండి నీటిని తీసివేయాలి మరియు వెంటనే నీరు పెట్టవలెను.
  - ఎకరా పొలానికి సరిపడే నారుమడికి 2 కిలోల యూరియా పైపాటుగా నారువిత్తిన 10-15 రోజుల్లో చల్లాలి.
- వరిలో నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత చలి వాతావరణ పరిస్థితులు వరి నారుమళ్ళలో జింక్ దాతువు లభ్యతను తగ్గించును. జింక్ లోప లక్షణాలు గమనించినచో జింక్ లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో చలి ప్రభావం వలన మొక్కజొన్నలో భాస్వరం లభ్యంగాక పోవడం వలన ఆకులు ఊదారంగులోకి మారును. భాస్వరంలోప లక్షణాలు గమనించినట్లైతే నివారణకు 10 గ్రా. 19-19-19 లేదా డి.ఎ.పి మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఉధృతి అధికంగా ఉన్నచో, నివారణకు 2.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + ఎసిటామిప్రిడ్ లేదా 1.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + ఇండాక్సాకార్బ్ లేదా 2.5 మి.లీ. సైపర్ మేత్రిన్ + క్వినాల్ ఫాస్ లేదా 2.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + క్లోరోపైరిఫాస్ లేదా 2.5 మి.లీ. సైపర్ మేత్రిన్ + ప్రోఫెనోఫాస్ లేదా 0.5 మి.లీ. థయోమిథక్సిమ్ + లాంబ్డాసైహలోత్రిన్ లేదా 1.4 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ + ప్రోఫెనోఫాస్ లేదా 1.0 గ్రా. ఇండాక్సాకార్బ్ + ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**జొన్న**

- ప్రస్తుత పరిస్థితులలో జొన్నలో పేనుబంక ఆశించే అవకాశం ఉంది. నివారణకు మిథైల్ డెమటాన్ లేదా డైమిథోయేట్ లేదా మలాథియాన్ 5 % 2 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

**కంది**

- కందిలో మారుక మచ్చల పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
  - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
- కందిలో గొడ్డుమోతు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకపు పొడిని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వేరుశనగ**

- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బండజిమ్ + మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.

- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పరిస్థితులలో వేరుశనగలో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కార్బండెజిమ్ 1 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళను తడపాలి.

**శనగ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో శనగ లో పొగాకు లద్దె పురుగు ఆశించే అవకాశం ఉంది. నివారణకు 1.5 గ్రా ఎసిఫెట్ లేదా 1.6 మి.లీ మోనోక్రోటోఫాస్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**కుసుమ**

- కుసుమలో పేనుబంక గమనించడమైనది. నివారణకు 2.0 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

**మామిడి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లేదా 2 మి.లీ డైమిథోయేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

------------------------------------------------------------------------------------------- --------------------

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్

ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIII/103/2022**

## WEATHER BASED AGROMET ADVISORIES
## FOR TELANGANA STATE

**FROM DATE: 31.12.2022 (Saturday) TO 04.01.2023 (Wednesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During the last three days dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 31-35$^0$C and 14-24$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, mainly dry weather may prevail over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 31-35$^0$C and 15-23$^0$C respectively.

# Weather based Agromet Advisories

- Take up sowing of Sorghum and Sunflower crops where ever irrigation facility is available.

### Rice

- Take up sowing of rice nurseries with short duration varieties for Yasangi season crop.
- Prevailing low temperatures may cause cold injury in rice nurseries. To overcome cold injury and for better nursery growth, adopt the following measures.
  - Cover the nursery beds with polythene sheet during night and remove in the morning.
  - Let out the water from the nursery bed in the morning followed by irrigate the nursery bed with fresh water.
  - Apply 2 kg urea for 200 m$^2$ nursery area at 10-15 days after sowing.
- Apply Carbofuran 3G @ 1 kg/200 sq.m (5 cents) to rice nurseries one week before pulling nursery.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice nurseries. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.5 g or Isoprothiolane @ 0.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions (low night temperatures) are congenial for the deficiency of Zinc in rice nursery. To correct the Zinc deficiency, spray Zinc Sulphate @ 2 g per liter of water.

### Maize

- Phosphorus deficiency (leaves turned to purple colour) is observed in some areas due to low night temperatures in Maize. If phosphorus deficiency symptoms observed spray 19-19-19 or DAP @ 10 g per liter of water.
- Incidence of Fall Army Worm observed in Maize. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water around the whorls.

### Cotton

- If severe incidence of pink boll worm observed in Cotton. To control, spray Acetamiprid + Cypermethrin @ 2.0ml or Cypermethrin + Indoxacarb @ 1.0ml or Cypermethrin + Quinalphos @ 2.5 ml or Cypermethrin + Chloropyrfos @ 2.0 ml or Cypermethrin + Profenophos @ 2.5 ml or Thiamethoxam + Lambda Cyhalothrin @ 0.5 ml or Emamectin benzoate + Profenophos @ 1.4 g or Indoxacarb + Acetamiprid @ 1.0 g per litre of water.

## Sorghum

- The Prevailing weather conditions are favorable for Aphids in sorghum. Spray Methyl Demeton or Dimethoate or Malathion 5% @ 2 ml per liter of water.

## Redgram

- Incidence of Maruca is noticed in Redgram. To control, spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml per litre of water.
- To control Helicoverpa in Redgram, adopt the following measures
  - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
  - Arrange 4 pheromone traps per acre to monitor the pest
  - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae
- Incidence of Sterility Mosaic Virus is observed in Redgram. To control, spray water soluble Wettable Sulphur @ 3 g per liter of water.

## Groundnut

- Incidence of Collar rot disease in groundnut is noticed. To control, soil drenching near infected plants with Carbendazim + Mancozeb @ 2 g per liter of water.
- Incidence of Spodoptera is noticed in groundnut. To control, spray Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Incidence of Tikka Leafspot is noticed in groundnut. To control, spray Tebuconazole @ 1.0 ml or Chlorothalonil @ 2.0 g per liter of water.
- The Prevailing weather conditions are favorable for Dry root rot in groundnut. Soil drenching with Carbendazim @ 1 g/l around the infected plants

## Bengalgram

- The Prevailing weather conditions are favorable for Spodoptera in Bengal gram. To control spray Acephate @ 1.5 g or Monocrotophos @ 1.6 ml per liter of water.

## Safflower

- Incidence of Aphids is noticed in safflower. To control, spray Dimethoate @ 2.0 ml per liter of water.

## Vegetables

- If the incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
  - Installation of pheromone traps to monitor the fruit and shoot borer
  - Clip the infested shoots and destroy
  - Spray Profenophos @ 2 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water
- If the incidence of Spodoptera is noticed in vegetable crops. To control, spray Novaluron @ 1.25 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of bacterial leaf spot diseases in Chillies. To control, spray Copper-Oxy-Chloride @ 30 g + Plantomycin @ 1 g in 10 liters of water twice in weekly interval.

## Mango

- Prevailing weather conditions are congenial for incidence of Hopper in Mango. To control, spray Imidacloprid @ 0.3 ml or Thiomethoxim @0.3 g. or Dimethoate @ 2 ml at flower bud initiation stage.

## Livestock

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
  - Deworming in Sheep

**Senior Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**